చాలా బాధగావుంది.

'పిల్లలు ... కూడా ... మాట్లాడుతున్నారే' చాలా బాధపడ్డాడు మనసులో. అంతకుముందు మనసులో వున్న ఆనందమంతా యెగిరిపోయింది. 'నేనిప్పుడు విద్యార్థిని కాను. దయచేసి నన్నా ఆ సంఘంలో కలపకండి' అన్నట్లు చూసాడు వాళ్ల వయిపు. వాళ్లదేం గమనించలేదు వాళ్ల ధోరణి వాళ్లది. క్రమంగా అరుపులు దూరమవుతున్నాయి.

సుధాకర్ని ఇంటర్వ్యూలో మరేం ప్రశ్నించలేదు. మూడేళ్ళ ఫలితమయిన డిగ్రీని ఫైల్లో పెట్టుకుని బయటకి వచ్చాడు.

ఇంటాక, ఆ ఆఫ్ఫీసరాయన చూసిన చూపులు సుధాకర్ హృదయంలో నాటుకు పోయాయి. ఆ చూపుల్లో అవ్యక్తమయిన అసహ్యత, 'తమరూ ఈ అల్లరి మూకకి చెందిన కాలేజీలోనే చదివారూ' అన్నట్లున్నాయి ఆ చూపులు.

రోడ్డుమీద, వారగా తలొంచుకుని నడుస్తున్నాడు సుధాకర్. కాలికి రాయి తగిలి తూలి పడబోయాడు.

'జాగ్రత్త నాయనా!' ముసలాయనొకడు హెచ్చరించాడు.

'మీ వాళ్లు విసిరిన రాళ్ళే'. ముసలాయన ముందుకి సాగిపోయాడు. సుధాకర్ తల దించుకున్నాడు. చుట్టూ చెల్లా చెదురుగా రాళ్లు! ముసలాయన మాటలు ప్రతిధ్వనిస్తున్నాయి సుధాకర్ మనసులో. 'మీ వాళ్లు విసరిన రాళ్ళే'


* * *

బస్ స్టాప్లో నిలబడ్డాడు సుధాకర్. అతని చుట్టూ మరో పదిమంది. వో వయసు ముసలాయన అతని కూతురుతో కాబోలు అంటున్నాడు 'అమ్మాయ్, చూసావుగా పెళ్ళగాళ్ళ, అల్లరీను, కష్టం లేక పోతే చదువు మానెయ్యాలి. రోడ్డుమీద పడి అల్లరిచేస్తూ ప్రిన్సిపాల్ని తిట్టటానికీ ఈ వెధవలకేం హక్కు? చదువుకోమని పంపితే పెళ్ళగొప్పతనం యిదా...'

సుధాకర్ చెవుల్లో పడుతూనే వున్నాయా మాటలు. వద్దనుకుంటూనే తలెత్తి చూసాడు. అంతవరకు తండ్రిమాటలు వింటున్న సుకుమారి వయ్యారంగా నవ్వింది. ఆ నవ్వుకి కొరడాదెబ్బ తిన్నట్టుగా ఫీలయ్యాడు సుధాకర్.

క్షణంలో ముసుగు అందమయిన అమ్మాయి నవ్వితే యేదన్నా చిలిపి వన్నెసే వాడు సుధాకర్. కానీ యిప్పుడు అలా కాదు. చుట్టూ వున్నవాళ్ళంతా తనని మింగేస్తేలా చూస్తున్నారనుకున్నాడు సుధాకర్.

'అసలు దీని తప్పంతా మన పెద్దలదే



కొంచెము సేపు ముందు ఆమె దగ్గుతో బాధపడింది. అప్పుడు ఆమె గ్లైకొడిన్ను త్రాగింది. ఆమెను యిప్పుడు చూడండి! క్రుంగతీసే దగ్గు తగ్గి ఆమె హాయిగా నిద్రపోతోంది!

**దగ్గును అదుపులో పెట్టుటకు గ్లైకొడిన్లా ఏమందూ పనిచేయదు!**

వైద్య శాస్త్రరీత్యా అంగీకారము పొందిన గ్లైకొడిన్ యొక్క ఫార్ములా 4 పీడిత భాగములలోను పనిచేసి మీకు దగ్గునుండి ఎలా పూర్తి ఉపశమనమును కలిగిస్తుందో చూడండి:



- మెదడులో-దగ్గు రిఫ్లెక్స్ను అదుపులో పెట్టును.
- గొంతుకలో-కఫమును విడదీసి, గొంతుక గరగర లాడుటకు ఉపశమనము కలిగించును.
- గుండెలో-బిగుసుకు పోయిన నరములను సడలించి, ఊపిరి వదిలేలా చేయును.
- ఊపిరి తిత్తులలో-అడ్డుపడిన ద్రవములను, ఏమిడిని సడలించి, దగ్గును ఆపును.




**గ్లైకొడిన్**

**టెర్ప్ వసాకా**

దగ్గుకు నమ్మకమైన, అధికాధికముగా అమ్మకమవుతున్న యింటి మందు

everest/593a/ACW/tel

